పెన్ పవర్ 2 APR 2019

## ఘనంగా లైన్స్ క్లబ్ రీజన్ 111కాన్ఫరెన్స్





**యానాం, పెన్‌పవర్**

పెర్రీ రోడ్డులోని గాజుల గార్డెన్స్లో ఆదివారం రాత్రి ఇంటర్నేషనల్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రీజన్ కాన్ఫరెన్స్ సభ ఘనంగా జరిగింది .ఈ కాన్ఫరెన్స్లో ముఖ్య అతిథులుగా లైన్స్ ఎల్ కృష్ణమూర్తి ,పెద్దిరెడ్డి ఉమామహేశ్వరరావు ,బాదం బాలకృష్ణ హేమ వీరవల్లి తదితరులు పాల్గొని లైన్స్ క్లబ్ యొక్క విశిష్టతను చేసే సేవా కార్యక్రమాలను వివరించారు .ఈ కార్యక్రమాల్లో అమలాపురం నుండి నాలుగు లైన్స్ క్లబ్ సంఘాల సభ్యులు ,తాళ్ళరేవు ,గొల్లల మామిడాడ ,కాపులపాలెం ,మురమళ్ళ ,తూరంగి ,యానం లైన్స్ క్లబ్ సంఘాల సభ్యులు పాల్గొన్నారు .ఈ కాన్ఫరెన్స్లో యానాం లైన్స్ క్లబ్ ,చెప్పురా లైన్స్ క్లబ్ ల చేపట్టగల కార్యక్రమాలను వివరించారు .ఈ కార్యక్రమంలో ముమ్మిడి చిన్నారి మాస్టారు ,కే ప్రవీణ్ ,కే ఉమా శంకర్ ,పి గోపాలం ఇతర లైన్స్ క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

2 APR 2019

## ఆలయ పునర్నిర్మాణంపై స్టేటస్ కో

**యానాం, ఏప్రిల్ 1:**శ్రీ భూసమేత వేంకటేశ్వరస్వామి ఆలయం పునర్నిర్మాణం చేయకుండా యధాస్థితిని కొనసాగించాలని మద్రాస్ హైకోర్టు స్టేటస్ కో విధించినట్లు సుంకర స్వామినాయుడు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సుంకర కార్తీక్ తెలిపారు. ఆలయం పునర్నిర్మాణాన్ని సవాల్ చేస్తూ మార్చి 28న న్యాయస్థానంలో వ్యాజ్యాన్ని దాఖలు చేయగా, గుడిని యాథతథ స్థితిలో ఉంచి ఏప్రిల్ 11లోగా అధికారులు వివరణ ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశించిందన్నారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు కాపగంటి ఉమశంకర్, మంత్రి మల్లాడి కృష్ణారావు వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాలని కోర్టు ఆదేశించినట్టు తెలిపారు. భక్తుల కోరిక మేరకు ఆలయానికి పూర్వ వైభవం తీసుకొస్తామని కార్తీక్, మాధవ వెంకన్న, సతీష్, సత్తిబాబు తెలిపారు.

2 APR 2019



అధికారులకు సూచనలు ఇస్తున్న శిక్షణాధికారి

## వెబ్‌కెమెరాల వినియోగంపై శిక్షణ

**యానాం, న్యూస్‌టుడే:** పుదుచ్చేరి పార్లమెంటు ఎన్నికల సందర్భంగా పోలింగ్ ప్రక్రియను ఎప్పటికప్పుడు రికార్డు చేసి ప్రసారం చేయడానికి వీలుగా ఏర్పాటు చేస్తున్న వెబ్ కెమెరాలు ఉపయోగించడంపై సోమవారం అధికారులు రెండు విడతల్లో శిక్షణ కల్పించారు. స్థానిక సర్వశిక్షాభియాన్ కాన్ఫరెన్స్ భవనంలో ఎస్ఎస్ఏ అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ కమిడి ప్రభాకరరావు పర్యవేక్షణలో విద్యార్థులకు ఉదయం, అధికారులకు మధ్యాహ్నం శిక్షణ ఇచ్చారు. తిరిగి ఈనెల 10, 15న శిక్షణ ఇస్తామన్నారు. పుదుచ్చేరి అధికారులు కుమారవేల్, జీఎస్ కృష్ణమూర్తి, శివగ్నానం, నిక్‌నెట్ అధికారి శ్యామలరావు పాల్గొన్నారు.

## సేవలతో స్నేహ సంబంధాలు

**యానాం, న్యూస్‌టుడే:** సేవా కార్యక్రమాలతో స్నేహ సంబంధాలు పెరుగుతాయని లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లింగమల్లు కృష్ణమూర్తి తెలిపారు. లయన్స్ డిస్ట్రిక్ట్ 316-బి ఆధ్వర్యంలో స్థానిక గాజుల ఫంక్షన్ హాల్‌లో రీజినల్ కాన్ఫరెన్స్ జరిగింది. ముఖ్యఅతిథులు లింగమల్లు కృష్ణమూర్తి, డాక్టర్ బాదం బాలకృష్ణ యానాం రీజియన్ లయన్స్ క్లబ్ ఛైరపర్సన్ పెద్దిరెడ్డి ఉమామహేశ్వరరావు నేతృత్వంలో 11 క్లబ్‌ల పరిధిలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్ని అభినందించారు. ఈ సందర్భంగా వివిధ క్లబ్‌ల ప్రతినిధులను సత్కరించారు. సమావేశంలో పి. హేమావీరవల్లి, ముమ్మిడి వీరనాగప్రసాద్, పి.వి.ఆర్.శర్మ, వంకాయల నరేంద్ర, కంచర్ల రామలింగేశ్వర వీర్రాజు, కంచర్ల లక్ష్మీనారాయణ, సి. హెచ్. నరసింహమూర్తి, కాపగంటి ఉమాశంకర్ బృందం పాల్గొన్నారు.